క్లుప్తంగా

క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు ఆశీర్వచనం ఇచ్చారు. ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



ఫోన్ అప్పగిస్తున్న ఎస్‌ఐ రవిప్రసాద్

రామగిరి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను వెతికి, బాధితుడికి అందించినట్లు ఎస్‌ఐ రవిప్రసాద్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. సెంటనరీకాలనీకి చెందిన గోవర్ధనగిరి ధీరజ్ కృష్ణ నెల రోజుల క్రితం ఫోన్ పోగొట్టుకున్నాడు. వెబ్‌సైట్‌లో చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఈఐఆర్‌తో దాన్ని రికవరీ చేసి, సోమవారం అతనికి అందించినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపరపల్లె, పిట్టలఎల్లయ్యపల్లె, కనగర్తి గ్రామాల్లో ఎస్‌ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయా గ్రామాల మీదుగా సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ వైపు వెళ్లే పలు వాహనాలకు సంబంధిత ధ్రువపత్రాలు లేకపోవడంతో జరిమానా విధించారు.

మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పికొడుతూ, మనుషుల మధ్య అనైక్యతను సృష్టించే మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ కోరారు. పెద్దపల్లి బస్టాండ్ వద్ద సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులతో కలిసి మనుస్మృతి దహన దివస్ కార్యక్రమం నిర్వహించారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడేందుకు, దోపిడీ వ్యవస్థను రక్షించేందుకే మనువాదం పుట్టిందని ఆరోపించారు. నాయకులు శ్రవణ్, సీపెల్లి రవీందర్, కొమురయ్య, సాయిరాం, అభిలాష్, రామ్‌చరణ్ తదితరులున్నారు.

రోడ్డు పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాత

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ నుంచి టౌన్‌షిప్ రింగ్ రోడ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొలిపాక సుజాత సోమవారం పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేయాలని, దుమ్ము లేవకుండా నీటిని చల్లించాలని సంబంధిత కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌ను ఆదేశించారు.

గుండెపోటుతో అయ్యప్ప దీక్షాపరుడి మృతి



రవి మృతదేహం, వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన అయ్యప్ప దీక్షాపరుడు రౌతు రవి పటేల్ గుండెపోటుతో మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. రవి పటేల్ (55) కాంగ్రెస్ నాయకుడు. అయ్యప్ప మాల వేసుకోగా సోమవారం ఇంట్లోనే గుండెపోటు వచ్చింది. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి, మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే విజయరమణారావు ఓదార్చారు. అనంతరం రవి పటేల్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. పలు పార్టీల నాయకులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



నాగెపల్లి చర్చిలో మంత్రి శ్రీధర్‌బాబు, నాయకులు



కుమ్మరికుంట సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



సుల్తానాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న పాస్టర్



ఫైవింక్లయిన్ కల్వరి చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్

జూలపల్లి: మండల కేంద్రంలోని ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం, కుమ్మరికుంట, పెద్దాపూర్ సీఎస్‌ఐ చర్చిలు, వడ్కాపూర్ చర్చిలో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దారవేని నరసింహ యాదవ్ క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ రమేశ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండె వెంకటేశం క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు రెవ, మధు, ఇసాక్, జయరాజ్, ప్రేమ్‌కుమార్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్‌లు కట్ చేశారు.

ఎలిగేడు: మండల కేంద్రం, ధూళికట్ట, సుల్తాన్‌పూర్, ముప్పిరితోట, నర్సాపూర్, ర్యాకల్‌దేవుపల్లి, శివుపల్లి, లోకపేట తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు నూతన వస్త్రాలు, రగ్గులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధి మద్దెల దినేశ్, ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్‌నాయక్ పాల్గొన్నారు.

ముత్తారం: స్థానిక చర్చిలో పాస్టర్ చెరుకు సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. నరహరి అనిల్ రెడ్డి, ఇనుముల శ్రీనివాస్, అంబటి చంద్రమౌళి, రొడ్డ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని కొలనూర్, ఓదెల, గుంపుల, పొత్కపల్లి, పిట్టలఎల్లయ్యపల్లె, కనగర్తి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిగాయి. చర్చిల్లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, నాయ కులు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: స్థానిక సీఎస్‌ఐ సెయింట్ జాన్స్ చర్చిలో రెవరెండ్ ఎం.సుందర్ క్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. సమస్త మానవాళి రక్షణ కోసం క్రీస్తు జననం జరిగిందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు పూర్ణాకర్, అబ్రహం, దేవసహాయం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: క్రిస్మస్ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ ఠాకూర్ సోమవారం ఫైవింక్లయిన్ కల్వరి చర్చిలో ప్రార్థనలకు హాజరయ్యారు. కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని పేద క్రిస్టియన్ కుటుంబాలకు కానుకలు అందజేశారు.

రామగిరి: మండలంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నాగెపల్లి చర్చిలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు అనుగ్రహం ప్రతిఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్లతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, నాయకులు వనం రాంచందర్‌రావు, కండె పోచం తదితరులు పాల్గొన్నారు.



ధూళికట్ట బేరాక చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్



రామగుండం: తబితా ఆశ్రమంలో..



యైటింక్లయిన్‌కాలనీలో..



ముత్తారం చర్చిలో..

చివరి భూములకు సాగు నీరందిస్తాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



ఎమ్మెల్యే విజయరమణారావును సన్మానిస్తున్న గంగారం గ్రామస్తులు

కాల్వశ్రీరాంపూర్: శ్రీరాంసాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందిస్తామని, రైతన్నలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి రాగా గ్రామస్తులు, కాంగ్రెస్ డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ యువత అధ్యక్షుడు మేడి అశోక్ గౌడ్, మాజీ ఎంపీపీ బాలె మల్లీశ్వరి, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్‌కు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాసంగి సాగుపై అన్నదాతలు అధైర్యపడొద్దన్నారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాలకు చెందిన టేలాండ్ భూములకు వారబందీ కాకుండా వరుసగా 12 రోజులు నీరందించేందుకు ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిచ్చిందని తెలిపారు. ఆరుతడి పంటలతోపాటు వరి సాగు చేసుకోవచ్చని సూచించారు. తనను భారీ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను సర్కారు పక్కాగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. సర్పంచ్‌లు ఓకే గౌడ్, సుజాత, రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు సదానందం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లంక సదయ్య, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు కలీమొద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గరుడాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించారు. ఎమ్మెల్యే విజయరమణారావు హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఓదెలు, సభ్యులు ఆయనను సత్కరించారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌లు మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మానస, మాజీ ఎంపీపీలు ఈద రాజమ్మ, బాలె మల్లీశ్వరి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, వేదపండితులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిల్ల మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ సోమవారం ఎమ్మెల్యే విజరమణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, సన్మానించారు. గ్రామంలో చెరువు మత్తడి నుంచి రోడ్డాం మంజూరు చేయాలని, గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు చిలుముల మల్లేశ్, కాంగ్రెస్ నాయకులు ఎండీ.రసూల్, పోతరవేన మహేందర్, శ్రీనివాస్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షుడు ధర్మల రమశ్ తదితరులున్నారు.

ఎల్‌వోసీ అందజేత

పెద్దపల్లిరూరల్: పెద్దబొంకూర్‌కు చెందిన కల్వల మేఘన, సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లికి చెందిన నాగమ్మ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారికి రూ.2.50 లక్షలు, రూ.1.50 లక్షల ఎల్‌వోసీ మంజూరవగా బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం అందజేశారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

ఎన్టీపీసీ 16 ఎకరాలకు ప్రహరీ

- కబ్జాకు గురవుతోందని నిర్మాణానికి అధికారుల చర్యలు
- సమ్మక్క–సారక్క జాతరకు వచ్చేవారి విడిది ఈ స్థలంలోనే..
- భక్తులకు ఇబ్బందేనా?



ఎన్టీపీసీ స్థలానికి ప్రహరీ పనులు

రామగుండం: అంతర్గాం మండలంలోని గోదావరి నది ఒడ్డున రెండేళ్లకోసారి సమ్మక్క–సారక్క జాతర జరుగుతుంది. రెండు దశాబ్దాలుగా ఇది ఆనవాయితీగా వస్తోంది. కాగా, 2024 ఫిబ్రవరిలో నిర్వహించే జాతరకు సమయం దగ్గర పడుతోంది. నది ఒడ్డున సర్వే నం.19లోని మూడెకరాల భూమి గోలివాడ శ్రీకోదండరామాలయానిది. ఈ స్థలంలోనే జాతర జరుగుతుంది. దాని పక్కనే సర్వే నం.19సీలో 8, 20డీలో 8 ఎకరాల భూమి ఎన్టీపీసీది. దీని మధ్యలో నుంచి గోదావరి నదికి చేరుకునే ప్రధాన రహదారి ఉంది. అయితే, జాతరకు వచ్చే భక్తులు ఎన్టీపీసీ స్థలంలో విడిది ఏర్పాటు చేసుకునేవారు. ఇతరత్రా అవసరాలకు సౌకర్యంగా ఉండేది. ఈ క్రమంలో సదరు భూమి ఆక్రమణకు గురవుతోందని గుర్తించిన సంస్థ యాజమాన్యం రెండువైపులా ప్రహరీ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతోంది. ఈ గోడ జాతర ప్రవేశద్వారం పక్క నుంచే వచ్చి, రాకపోకలకు అడ్డంకిగా మారనుంది. లక్షలాది మంది భక్తులు ఇబ్బంది పడతారని, వారికి సహకరించాలని జాతర కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు.

ప్రవేశ ద్వారం వద్ద వద్దని కోరాం



ఎన్టీపీసీకి చెందిన భూమి చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. సంస్థ హెచ్‌ఆర్ డీజీఎంను కలిశాం. క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమ్మక్క జాతర ప్రవేశద్వారం వద్ద గోడ నిర్మాణం చేపట్టవద్దని కోరగా సానుకూలంగా స్పందించారు. భక్తుల ప్రయోజనాలను ఎన్టీపీసీ కాపాడుతుందని హామీ ఇచ్చారు. మరోవైపు జాతర జరిగే స్థలం వెనకవైపు నదిపై వంతెన నిర్మాణానికి డిజైన్ రూపొందించారు. ఆ ప్రాంతంలో పిల్లర్లు నిర్మించి, అండర్ పాస్ రవాణా కల్పిస్తే భక్తుల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ విషయమై కలెక్టర్‌కు వినతిపత్రం అందించగా సానుకూలత వ్యక్తం చేశారు.

– గీట్ల శంకర్‌రెడ్డి, చైర్మన్, గోలివాడ జాతర కమిటీ

నిస్వార్థ సేవకుడు మాజీ ప్రధాని వాజ్‌పేయి





సుల్తానాబాద్ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న రాజన్న పటేల్, ఖనిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

కాల్వశ్రీరాంపూర్: మాజీ ప్రధాని వాజ్‌పేయి నిస్వార్థ సేవకుడని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని బీజేపీ కాల్వశ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షుడు చిలువేరు సంపత్ అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు చల్లా చంద్రమౌళి, పోగుల శ్రీనివాస్, వెంకటేశ్, శ్రీదర్, దిలీప్, ఆకాష్, తిరుపతి, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు: మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని ఎలిగేడు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోదాటి వెంకటరమణారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బస్టాండు ఆవరణలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో పేదలకు అనేక సంక్షేమ ఫలాలు అందాయని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

సుల్తానాబాద్: మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి ఆశయసాధనకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్ కోరారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అవినీతి రహిత పాలన అందించిన ఘనత వాజ్‌పేయికే దక్కిందన్నారు. నాయకులు పల్లె తిరుపతి, మహేశ్, కుమార్ రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని: మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాలకుర్తి జెడ్పీటీసీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, నాయకులు పాల్గొన్నారు.

కనులపండువగా అయ్యప్ప శోభాయాత్ర



పెద్దపల్లిరూరల్: స్వామియే శరణం అయ్యప్ప.. నామస్మరణతో పెద్దపల్లి పట్టణం మార్మోగింది. మాలధారులు సోమవారం అయ్యప్పస్వామి శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. పట్టణంలోని ప్రగతినగర్, కమాన్, జెండా చౌరస్తాలు, మేన్‌రోడ్, అమర్‌నగర్‌ల మీదుగా సాగింది.

పని చేయని ఎఫ్‌సీఐ ట్రాఫిక్ సిగ్నల్స్



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్ రాజీవ్ రహదారిపై ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ 10 రోజులుగా పని చేయడం లేదు. దీంతో వాహనదారులు, పాదచారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, సిగ్నల్స్ పనిచేసేలా చూడాలని కోరుతున్నారు.

కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూను గెలిపిస్తే కార్మికుల సొంతింటికలను నెరవేరుస్తామని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు అందిస్తామన్నారు. ఉద్యోగుల పిల్లలకు కార్పొరేట్‌స్థాయి విద్య, వైద్యం అందిస్తామని పేర్కొన్నారు. సింగరేణికి ప్రభుత్వం ఇచ్చే బకాయిల వసూలుకు కృషి చేస్తామని అన్నారు. ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూ ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్య క్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెల్పుల కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి మొగిలి, నాయకులు ప్రవీణ్ కుమార్, సంతోష్, వెంకటేశ్వర్లు, ఎస్.వెంకన్న, సంపత్, నాగేశ్వర్, శ్రీహరి, సాంబారావు, భూమయ్య, వినయ్, రాకేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ హయాంలోనే సంక్షేమం

- యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎండీ.జాహిద్‌పాషా



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: టీబీజీకేఎస్‌తోనే సింగరేణి కార్మికుల సంక్షేమం సాధ్యమైందని ఆ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎండీ.జాహిద్‌పాషా అన్నారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ సింగరేణి సంస్థ ప్రయోజనాలు, కార్మిక సంక్షేమం కోసం శ్రమించారని అన్నారు. కార్మికులు ఆత్మసాక్షిగా ఓటు వేసి టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు గండ్ర దామోదర్‌రావు, వడ్డేపల్లి శంకర్, లావుడ్య వెంకటేశ్, చెల్పూరి సతీశ్, శేషగిరి, పొలాడి శ్రీనివాసరావు, మల్లయ్య, చెలుకలపెల్లి శ్రీనివాస్, మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర



తెలుకుంటలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

జూలపల్లి: తెలుకుంట, వెంకట్రావుపల్లె గ్రామాల్లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి, మందులు అందించారు. వెంకట్రావుపల్లె సర్పంచ్ రాధ, సీహెచ్‌వో కలీమొద్దీన్, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు ఉన్నారు.

శివాలయంలో రుద్రాభిషేకం



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ సోమవారం రుద్రాభిషేకం చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

కోలిండియా ఒప్పందాలు అమలు చేస్తాం

- బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



మాట్లాడుతున్న సత్తయ్య

గోదావరిఖని: సింగరేణిలో కోలిండియా ఒప్పందాలు అమలు చేస్తామని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య హామీ ఇచ్చారు. సోమవారం జీడీకే–2ఏ గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. బొగ్గు గని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ప్రమోషన్ పాలసీలు, అలవెన్సులపై ఆదాయ పన్ను రీయింబర్స్‌మెంట్ కల్పిస్తామన్నారు. కార్మికుల పిల్లలకు మెరుగైన విద్య, కార్పొరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతీ కార్మిక కుటుంబానికి స్వచ్ఛమైన నీటిని అందిస్తామన్నారు. నాయకులు సారంగపాణి, రవీందర్, సతీశ్, లక్ష్మయ్య, సాంబయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.